# మలికేపల్లి గ్రామాన్ని సందర్శించిన కొమరోలు ఎస్సై నాగరాజు





**కొమరోలు పెన్ పవర్ మార్చి 23**

కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీలోని మలికేపల్లి గ్రామాన్ని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు ఆదివారం సాయంత్రం తమ సిబ్బందితో సందర్శించారు. గ్రామాల సందర్శన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం మలికే పల్లె గ్రామాన్ని సందర్శించిన ఎస్సై నాగరాజు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. గ్రామాలలో చిన్నచిన్న విషయాలకు ఘర్షణ పడగొద్దని, గ్రామ పెద్దల సమక్షంలో సమస్యలను సామరస్య వాతావరణం లో పరిష్కరించుకోవాలని కోరారు. ఏవైనా బలమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి సహకరించాలని ఆయన కోరారు .పేకాట, మట్కా, కోడి పందాలు తదితర జూదాలు ,గంజాయి సేవించడం, నాటు సార తయారీ ,విక్రయం సాగించడం, బాల్య వివాహాలు చేయటం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం చట్టరీత్యా నేరమని ,అందువల్ల ప్రజలు అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు .సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువత ఆన్లైన్ గేమ్ లకు అలవాటు పడి మోసపోతూ తమ జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చే సంఘటనలు అనేకం జరుగుతున్నాయని అంటూ ,యువత ఆన్లైన్ గేములకు , చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, గొప్ప చదువులు చదివి ఉజ్వల భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు .ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అంతేకాక పరిమిత వేగంతో మాత్రమే వాహనాలు నడపాలని ఆయన కోరారు. తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని ,మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుపడితే మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడమే కాకుండా వాహనాలను సీజ్ చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని ఆ విధంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచవలసి వస్తుందని ,మ్యాజిస్ట్రేట్ వారికి జైలు శిక్ష జరిమానాలు విధిస్తారని ఆయన హెచ్చరించారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, అందువల్ల గ్రామీణ ప్రజలందరూ ఐకమత్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని, అంటూ పచ్చ పచ్చని ప్రశాంత వాతావరణం గల పల్లె ప్రాంతాలలో జీవనం సాగించడం అదృష్టమని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, పోలీస్ కానిస్టేబుల్ రవి కొండలు, నాసర్ వలి, హోంగార్డులు వెంకటేశ్వర్లు, నరసింహ , మలికేపల్లి గ్రామానికి చెందిన సారే ఎల్లాలు నాయుడు, చింతలపల్లి పంచాయతీలోని పలు గ్రామాలకు చెందిన ఊస రాముడు, కె .కొండయ్య, కొత్తకోట ఎల్లయ్య, సారే బ్రహ్మనాయుడు, కొత్తలూరి ఏసోబు, మరియు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా కమీషనర్ రమణ బాబు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 23**

మున్సిపాలిటీ కమీషనర్ ఈ వి రమణ బాబు జన్మదిన వేడుకలను సోమవారం నాడు సాదా సీదాగా జారుకున్నారు. ఉదయాన్నే పాతాళ నాగేశ్వర స్వామి ఆలయంలో , వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంభ సమేతంగా ప్రత్యక పూజాకార్య క్రమాలను నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా కమీషనర్ రమణ బాబుకు పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పొదిలి హై స్కూల్ విద్యార్థి నవోదయకు ఎంపిక



**పొదిలి, పెన్ పవర్, మార్చి 23**

స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రతిష్టాత్మకమైన నవోదయ విద్యాలయానికి ఎంపిక కావడం జరిగింది. విద్యార్థి రావినూతల రాహుల్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సీటు సంపాదించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం నాడు విద్యార్థి రాహుల్ తో పాటు శిక్షణ ఇచ్చిన నరేంద్రను ప్రత్యేకంగా అభినందించారు. తమ పాఠశాల విద్యార్థి ప్రతిష్టాత్మకమైన నవోదయ విద్యాలయానికి ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని ప్రధానోపాధ్యాయురాలు కరిమున్ బీబీ చెప్పారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే విజయం సాధ్యమవుతుందని, అందుకు తమ పాఠశాల విద్యార్థి నవోదయ విద్యాలయంలో సీటు సంపాదించడమే నిదర్శనం అన్నారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారం

### జిల్లా ఎస్పీని కలిసి ధన్యవాదాలు తెలిపిన బిజెపి మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి

**మార్కాపురం పెన్ పవర్ మార్చి 23**

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యను సమర్థవంతంగా నియంత్రించినందుకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో రామచంద్ర రెడ్డి ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు పోలీసులు తీసుకున్న చర్యలను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత పట్టణంలో వాహనాల రద్దీ గణనీయంగా పెరగడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని అన్నారు.ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో జనవరి 5వ తేదీన మార్కాపురంలో నిర్వహించిన మొదటి గ్రీవెన్స్ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఎస్పీ హర్షవర్ధన్ రాజుకి ట్రాఫిక్ సమస్యపై తొలి వినతిపత్రాన్ని అందించడం జరిగిందని అన్నారు. ఆ విన్నపాన్ని సానుకూలంగా పరిగణించిన జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించిందనీ తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ట్రాఫిక్ కంట్రోల్ సిగ్నలింగ్ సిస్టమ్‌ను మార్చి 16వ తేదీన పట్టణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ వ్యవస్థ అమల్లోకి వచ్చిన



తర్వాత ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, వాహనదారులకు సౌకర్యవంతమైన రాకపోకలు సాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లా పోలీస్ యంత్రాంగం చూపుతున్న చురుకుదనాన్ని ప్రశంసించారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు.ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఎస్పీని కోరినట్టు చెప్పారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని ఏలూరి రామ పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు బాదం కిషోర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నీటి యాజమాన్య పద్దతులపై రైతులకు అవగాహన



**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 23**

మండలం పరిధిలోని చిమిడిదిపాడు రైతు సేవా కేంద్రశీ నందు ఆత్మ ప్రకాశం వారి సౌజన్యంతో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో మేలైన సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి గుడ్లూరు బి.రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంట సాగు ఖర్చు తగ్గించడానికి సమగ్ర ఎరువులు, పురుగుమందులు మరియు నీటి యాజమాన్య పద్ధతులలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు అవగాహ కల్పించారు. ఈ కార్యక్రమంలో చిమిడిదిపాడు గ్రామ ఉద్యాన సహాయకులు డీ.వెంకట్రావు, ఆత్మా ఏటిఎం టీ.వీరాంజనేయ కేశవ, గ్రామ నాయకులు శ్రీను, మరియు రైతులు పాల్గొన్నారు.

# గరికపాటిని వెంటనే అరెస్టు చేయాలి

### -ప్రజా సంఘాలు



**కందుకూరు పెన్ పవర్ మార్చి 23**

బడి పిల్లల మధ్యాహ్న భోజనం పై ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు కందుకూరు అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద బి టి ఏ మరియు ప్రజా సంఘాల తరపున నిరసన కార్యక్రమను నిర్వహించి గరికపాటిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేయడమైనది. బి టి ఏ కందుకూరు డివిజన్ అధ్యక్షులు మందూరి రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమములో అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లగుంట మోహనరావు మాట్లాడుతూ పసిపిల్లలు పేద పిల్లలకు ప్రభుత్వం బడిలో పెట్టే మధ్యాహ్న భోజనం పై ఇటీవల ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని గుడ్డా గాడిద గుడ్డా అంటూ వ్యంగ్యంగా అవమానకరంగా మాట్లాడిన నరసింహారావును వెంటనే అరెస్టు చేయాలని డిమాండు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై ఇప్పటివరకు విద్యా శాఖ మంత్రి గాని విద్యాశాఖ అధికారులు గానీ స్పందించకపోవడం విచారకరమని చెప్తూ గరికిపాటికి ఇచ్చినటువంటి పద్మశ్రీని వెంటనే రద్దు చేయాలని కోరారు.సామాజిక ఉద్యమ నేత పాలేటి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏమి తినాలి ఏమి తినకూడదు ఎలాంటి బట్టలు వేసుకోవాలని మనువాదం ఏదైతే చెప్పిందో ఈరోజు నరసింహారావు కూడా మనువాద భావజాలంతో మాట్లాడేడని దీనిని తీవ్రంగా ఖండించాల్సినటువంటి అవసరం ఉందని చెప్పారు. బి టి ఏ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ డ్రాపోట్స్ నివారణ కొరకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు పోషకాహార లోపాన్ని నివారించాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఈ మధ్యాహ్న భోజన పై గరికపాటి అనుచితి వ్యాఖ్యలు సరైనవి కావని చెప్పారు. ఈ నిరసన కార్యక్రమములో దమ్మచక్ర ఫౌండేషన్ నిర్వాహకులు హరిప్రసాద్ బిటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట రమేష్ సిపిఎం ప్రజా సంఘ నాయకులు డివిజన్ ప్రధాన కార్యదర్శి కోప్పోలుశ్రీనివాసరావు మండల బాధ్యులు గుడిపాడి అంజయ్య కసుకుర్తి అంజయ్య పిడి సుబ్రహ్మణ్యం వీరనారాయణ శివరామయ్య కాళీమాధవ అంబేద్కర్ యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క కుటుంబ యజమాని ఇంటి పన్ను చెల్లించాలి

### బొబ్బూరి రమేష్, చెరుకుపల్లి వెంకటరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 23**

రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయడంపై మండల కేంద్రంలోని సి.ఎస్.పురం పంచాయతీలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో మండల స్పెషల్ ఆఫీసర్, డీడీఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మ రెడ్డి సమక్షంలో సోమవారం ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తూ ఇంటి పన్ను వసూలు కార్యక్రమంలో భాగంగా మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి గ్రామ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని ఇంటి పన్ను చెల్లింపుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి, గ్రామంలోని రహదారులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఇంటి పన్ను కీలకమని తెలిపారు. ప్రతి ఇంటి యజమాని బాధ్యతగా సమయానికి పన్ను చెల్లించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ పన్ను చెల్లింపులో ప్రజలు ముందుండాలని సూచించారు. పన్ను చెల్లింపులో ఎదురయ్యే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక ఇంటి యజమానులు పలువురు సానుకూలంగా స్పందించి బకాయిలను చెల్లించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మండల టిడిపి రైతు ఉపాధ్యక్షులు గజ్జల కోటిరెడ్డి, తోట కనకయ్య, స్వర్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది , ఇంటి యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# 25 న మండల సమావేశం

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 23**

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 25న బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహిస్తున్న ట్లు ఎంపిడిఒ ఎల్ బ్రహ్మయ్య తెలిపారు. మండలంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

## 25 వ తేదీ నాటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

### డిఎల్డిఓ మండల ప్రత్యేక అధికారి కె శ్రీనివాస రెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 23**

ఈ నెల 25 వ తేదీ నాటికి నూరు శాతం ఇంటి పన్ను బకాయిలను వసూలు చేయాలని డి ఎల్ డి ఓ, మండల ప్రత్యేక అధికారి కె శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మండలంలోని కోవిలంపాడు పంచాయతీలో ఇంటి పన్ను బకాయిల వసూలు కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఎల్ బ్రహ్మయ్య తో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. పెండింగ్ బకాయిల వసూళ్ల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక బృందాలతో వారు సమావేశమయ్యారు. 25వ తేదీ నాటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని పంచాయతీరాజ్ కమీషనర్ మరియు కలెక్టర్ లు ఆదేశించినట్లు చెప్పారు. ఇంటి పన్ను వసూళ్ల విషయంలో నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మానందరెడ్డి, స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



# దేశ స్వాతంత్రం కోసం చిరునవ్వుతో ఉరి కొయ్యలను ముద్దాడిన విప్లవ కెరటం భగత్ సింగ్

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 23**

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ, దేశ స్వాతంత్రం కోసం చిరునవ్వుతో ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ కెరటం భగత్ సింగ్ అని యుటిఎఫ్ నాయకుడు ఇర్ల కొండయ్య అన్నారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బత్తుల జ్ఞానరాజు అధ్యక్షతన సోమవారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులోనే బ్రిటిష్ వారి నిరంకుశ రాక్షస పాలనకు చరమగీతం పాడడానికి భగత్ సింగ్ చేసిన పోరాటం ఎనలేనిదని వక్తలు అన్నారు. వందేమాతరం నినాదం చేసేవారిని కాల్చి చంపుతున్న రోజులలో నా దేహం ముక్కలైనా నా దేశాన్ని కాపాడుకుంటానని బ్రిటిష్ దొరలకు ఎదురొడ్డి పోరాడిన భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తి దాయకమని వారన్నారు. పార్లమెంటులో బ్రిటిష్ దొరలకు వ్యతిరేకంగా కరపత్రాలు చల్లి ఇంక్విలాబ్ జిందాబాద్, వందేమాతరం అని నినదించిన గొప్ప పోరాట యోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన భగత్ సింగ్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యాచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం




విద్యార్థులు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రజాసంఘాల నాయకులు ఊసా రాజలక్ష్మి, ఎస్తి రుపతి రెడ్డి, ఎం రత్నారెడ్డి, బక్క జేసురత్నం, ఎస్ శ్రీనివాసులు రెడ్డి, ముత్యాల తిరుపతిరెడ్డి, మదన్, అంకమ రావు, బాబు, యేసు తదితరులు పాల్గొన్నారు.

# మహాప్రాకార నిర్మాణమునకు రూ.51,000/--లు అందజేసిన మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి




**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 23**

మండలంలోని ప్రసిద్ధ నారాయణస్వామి ఆలయ మహా ప్రాకార నిర్మాణానికి మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి ఆది లక్ష్మమ్మ దంపతులు రూ.51,000/- లు విరాళంగా అందజేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టికెట్లు అమ్మకం ద్వారా రూ.50,120/-- లు, స్వామివారి లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.22,850/- లు, శాశ్వత అన్నదాన పథకం నాకు విరాళం రూ. 57,488/- లు , మహాప్రకార నిర్మాణమునకు విరాళం రూ.51,000/- లు, పంచామృత అభిషేకమునకు విరాళం రూ.27,580/- లు వచ్చినట్లు మొత్తం ఆదాయం రెండు లక్షల 9 వేల 38 రూపాయలు వచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అట్లూరి రామకృష్ణంరాజు, దేవస్థాన మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, అమడసాని కేశవరెడ్డి, రేనాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణస్వీకారం చేసిన సంగరాజు సాయి మనోజ్



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 23**

విజయవాడ సత్యనారాయణ పురంలో గాయత్రి కన్వెన్షన్ లో రాష్ట్ర అధ్యక్షులు కోనూరి సతీష్ శర్మ అధ్యక్షతన ఉగాది పురస్కారాల కార్యక్రమంను అంగరంగ వైభవం గా నిర్వహించారు ఈ సందర్భంగా కనిగిరి కి చెందిన సంగరాజు సాయి మనోజ్ కి జాతీయ బ్రాహ్మణ యువజన కార్యదర్శి గా నియమితులైన సందర్భంగా జాతీయ బ్రాహ్మణ ఉపాధ్యక్షులు పెద్దిబోట్ల లక్ష్మి నారాయణ రాష్ట్ర అధ్యక్షులు కోనూరి సతీష్ శర్మ అధ్యర్యంలో ప్రమాణ స్వీకారం జరిగింది తదుపరి రాష్ట్రశీ లోని ప్రముఖులు కి నంది అవార్డు లు ఇవ్వడం జరిగింది కనిగిరి పట్టణం కి చెందిన బ్రాహ్మణ కల్యాణ సదన్ చైర్మన్ ధూళిపాళ్ళ వీర భద్రరావు కి ఉగాది పురస్కారశీ రాష్ట్ర అధ్యక్షులు సతీష్ శర్మ ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో మాచవరం రమేష్ వాలిచర్ల మధుసూదన్ రావు గోపాలుని శ్రీనివాస రావు అంబరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి.. సిపిఐ

**మార్కాపురం పెన్ పవర్ 23**

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సిపిఐ నాయకులు కోరారు. భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా మార్కాపురం పూల సుబ్బయ్య భవన్ సిపిఐ ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయస్సులోనే భగత్ సింగ్ తన ప్రాణాలను తృణప్రాయంగా విడిచిపెట్టారని అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భగత్ సింగ్ ఇచ్చిన నినాదం ఇప్పటికీ వేల గొంతుల స్వరంగా మారు మోగుతోందని వివరించారు. ప్రజా భద్రత చట్టం, పారిశ్రామిక వ్యవహారాల చట్టాలు రెండూ ఆనాడు ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి వచ్చాయని, వాటికి నిరసనగా భగత్ సింగ్ పార్లమెంటులో పొగబాంబు విసిరాడని గుర్తు చేశారు.దేశ భక్తికి అసలు ప్రతిరూపం భగత్‌సింగ్ అని నేటి తరం యువత భగత్‌సింగ్ ఆశయ సాధనకు పాటు పాడాలని కోరారు.. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు, యువకులు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాలమ్మ మృతికి సంతాపం తెలిపిన మండల సీపీఎం

**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 23**

సీపీఎం సానుభూతి పరురాలు, కొట్టే పెదజాలమ్మ (62) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే సిపిఎం, సిఐటియు జిల్లా, మరియు మండల నాయకులు జాలమ్మ మృతదేహానికి, పూలమాలవేసి, జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ పెదజాలమ్మ మృతి చెందడం వల్ల, వారి కుటుంబానికి, సిపిఎం పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. జాలమ్మ కు నలుగురు సంతానం. చిన్నపిల్లలుగా ఉన్నప్పుడే భర్తను కోల్పోయింది. కుటుంబ భారమంతా జాలమ్మపై పడి, పిల్లలను , ఎన్నో కష్టాల పడి, తన పిల్లలను ప్రయోజకులను, చేయడంలో, భగీరథ ప్రయత్నం చేసిందనీ, జాలమ్మ పెద్దన్నయ్య సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య తెలిపారు. తన ముగ్గురు కుమారులను, సిఐటియు ప్రజా సంఘాలలో పనిచేయడంలో జాలమ్మ ప్రోత్సాహం కూడా ఉందన్నారు. పెద్ద కుమారుడు కొట్టే వెంకయ్య సిఐటియు గుడ్లూరు మండల కన్వీనర్ గా, మిగతా ఇద్దరు



శ్రీనివాసులు పుల్లయ్య ఆటో వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. మద్దిశెట్టి జాలయ్య కుటుంబీకులు అందరూ కూడా అభ్యుదయ భావాలతో, సమాజ మార్పు కోసం సిపిఎం పార్టీలో చేరి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. జాలమ్మ చెల్లెలు సుంకర విజయలక్ష్మి, నారాయణమ్మ, కోడలు, ప్రసన్న ఐద్వా సంఘంలో కీలకంగా పనిచేస్తున్నారు. చెల్లెలు కొడుకు గుత్తి మల్లికార్జున, సీపీఎం శాఖ కార్యదర్శిగా ఉన్నారు. పార్టీ వాళ్లు ఎప్పుడు ఇంటికి వెళ్లిన, ఆప్యాయంగా పలకరిస్తూ, ఏదో ఒకటి తినేదాకా, ఒప్పుకొని మనస్తత్వం జాలమ్మదని, సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు తెలిపారు. పార్టీ వాళ్ళు వెళితే ఆప్యాయంగా పలకరించి ఆదరించటం ఆమెకు ఆమె సాటి. జాలమ్మకు జోహార్లు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు జి.శ్రీనివాసులు, సిపిఎం గుడ్లూరు నాయకులు, మద్దిశెట్టి జాలయ్య, దామా కృష్ణయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఎస్.కే ఖాదర్బాషా, సిఐటియు నాయకులు, నేలటూరి తిరుపాల్, కొప్పోలు నారాయణ, ఎస్బిఐ ఎస్బిఐ, ఓలేటివారిపాలెం మండల సిఐటియు కోకన్వీనర్ ఎస్ డి గౌస్ బాషా, సిపిఎం నర్సాపురం శాఖ కార్యదర్శి పూసల పాలయ్య, ఐద్వా నాయకులు, సుంకర విజయలక్ష్మి, కే.ప్రసన్న, కే.కళ్యాణి, కొప్పోలు నారాయణమ్మ, అంగన్వాడి లీడర్లు, డి.శివలీల, భారతి, అనూష, ఎస్కే కాజాబి, కుటుంబ సభ్యులు, శ్రీను, పుల్లయ్య, కుమార్తె సుజాత, హేమ, సుంకర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన 'రైతన్న మీకోసం' కార్యక్రమం

### డిమాండ్ ఆధారిత పంటలపై దృష్టి రైతన్నలకు మార్గదర్శనం



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,మార్చి 23:** మండల కేంద్రంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ అభివృద్ధి, ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల నేపథ్యంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అలాగే తుంపర్ల సేద్యానికి 100 శాతం రాయితీపై పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మొట్టడం నూకరాజు, వి.వి.ఎస్. ప్రసాద్ (ఆర్గనైజింగ్ సెక్రటరీ), రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## పెదవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హాస్టల్ వసతి కోసం ఎమ్మెల్యేకు వినతి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 23:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హాస్టల్ వసతి కల్పించాలనే అంశంపై గూడెం కొత్తవీధి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాడేరు నియోజకవర్గ శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజును ఎంపీపీ బోయిన కుమారితో కలిసి వినతి పత్రం అందజేశారు. 1984లో స్థాపించబడిన ఈ పాఠశాలలో గతంలో హాస్టల్ వసతి ఉండటంతో సుమారు 650 మంది విద్యార్థులు చదువుకునేవారని నాయకులు తెలిపారు. అయితే సమీపంలో జిటీడబ్ల్యూఏహెచ్ బాలుర హాస్టల్ ఏర్పాటు కావడంతో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గి ప్రస్తుతం 123 మందికి పడిపోయిందని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం పాఠశాలలో హాస్టల్ వసతి లేకపోవడమేనని స్థానిక విద్యా కమిటీ చైర్మన్ లమ్మసింగి రమేష్ (వైసీపీ పాడేరు నియోజకవర్గ అధ్యక్షులు) తెలిపారు.ఈ నేపథ్యంలో హాస్టల్ వసతి పునరుద్ధరణకు ఎమ్మెల్యే చొరవ తీసుకుని సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని



నాయకులు కోరారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల ఎంపీపీ బోయిన కుమారి, మండల వైసీపీ అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, వైస్ ఎంపీపీ లోత దేముడు, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా వైసీపీ అధ్యక్షుడు వసపరి తిమోతి పాస్టర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ, పాడేరు నియోజకవర్గ వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు వనపల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 14 ఏళ్లు దాటిన బాలికలకు తప్పనిసరి హెచ్ పి వి టీకా



వైద్యాధికారిణి రుషశ్రీ సూచన

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 23:**14 ఏళ్లు దాటిన బాలికలు తప్పనిసరిగా హెచ్.పి.వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా వేయించుకోవాలని జీకే వీధి వైద్యాధికారిణి రుషశ్రీ సూచించారు. సోమవారం స్థానిక ఆసుపత్రిలో నిర్వహించిన టీకా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి నివారణకు కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యగా హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.అర్హులైన బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా టీకా వేయించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. టీకా ద్వారా భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.

## నాటు సారా తయారీ, విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు.




ప్రొఫెషన్ ఎస్సై ఎస్ కె రహీం.




**చింతపల్లి పెన్ పవర్ మార్చ్ 23.** నాటు సారా తయారీ విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై ఎస్కే రహీమ్ అన్నారు. సోమవారం జలగలగెడ్డ, లంబసింగి శివారు అటవీ ప్రాంతంలో ఎక్సైజ్ పోలీసులు ఏపీఎస్పీ ప్రత్యేక బృందాలతో కలిసి దాడులు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో సారా తయారీకి సిద్ధం చేసిన వం ద లీటర్ల పులుపుని ధ్వంసం చేశారు. అనంతరం లంబసింగి గ్రామంలో నాటు సారా, తయారీ విక్రయా లు వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎక్సైజ్ ఎస్సై మాట్లా డుతూ జలగలగెడ్డ, లంబసింగి శివారు అటవీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండగా గుర్తు తెలియని వ్యక్తులు సారా తయారీ చేస్తున్నట్టు ప్రజా సంఘాలు, గిరిజనుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈమేరకు అటవీ ప్రాంతంలో దాడులు చేసి, సారా తయారీకి సిద్ధం చేసిన పులుపును ధ్వంసం చేశామ న్నారు. నాటు సారా తయారీ, విక్రయాలు చట్టరీత్య నేరమన్నారు. నాటు సారా వల్ల ప్రజలు విలువైన జీ వితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ప్రజలు సారా తయారీ, విక్రయాలు పూర్తిగా దూరంగా ఉం డాలన్నారు. విక్రయాలు, తయారీ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్కానిస్టేబుళ్లు ఎన్.రాంబాబు, డి. కుమార్, కానిస్టేబుళ్లు డి. రవితేజ, జి. చంద్రరావు పాల్గొ న్నారు.

## ఏప్రిల్ 1 వరకు కేజీబీవీ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

- ఆరవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,మార్చి 23:** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జీకేవీధి కేజీబీవీ ప్రత్యేక అధికారి నాగలక్ష్మి తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం తో పాటు 7, 8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల విద్యార్థినుల నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ 1 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 13 నుంచి 17 వరకు సంబంధిత కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ధ్రువపత్రాలను పరిశీలించి సీట్లను కేటాయిస్తారని వెల్లడించారు. మధ్యలో చదువు మానేసి మళ్లీ విద్యను కొనసాగించాలనుకునే బాలికలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## కార్యదర్శులు పన్నులు వసూలు లక్ష్యంగా పనిచేయాలి.. డి డి ఓ హేమ సుందర్..



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 23** . పంచాయతీల వారీగా కార్యదర్శిలు పన్నులు వసూలే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని చీపురుపల్లి డి డి ఓ కే హేమ సుందర్ కార్యదర్శులకు సూచించారు. సోమవారం నాడు కర్లాం గ్రామ పంచాయతీ లో జరుగుతున్న పన్నుల వసూలు కార్యక్రమం ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి మండలం మొత్తంగా 78.95% మాత్రమే పన్నులు వసూలు చేశారని, అలాగే మండలంలో 19 పంచాయతీలు ఉండగా అందులో మూడు పంచాయతీలు మాత్రమే గొల్లలములగాం, పుర్రేయవలస మరియు చినసడిపల్లి పంచాయతీలు శత శాతం పన్నులు వసూలు చేశాయని వారి సేవలను కొనియాడారు. మిగిలిన పంచాయతీలు కూడా శత శాతం పన్నులు వసూలు స్థాయికి చేరుకోవాలని కోరారు. చీపురుపల్లి మండలం లో చీపురుపల్లి మేజర్ పంచాయతీ దేవరపొదిలాం, పర్ల వంటి పంచాయతీ లు పన్నులు వసూళ్లలో వెనుకబడ్డాయని, అందుకు గాను అక్కడ పన్నులు వసూలు వేగవంతం చేసేందుకు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్నులు వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు పంచాయతీల కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిసిసి కార్యాలయం ఎదుట కాఫీ రైతుల ఆందోళన

న్యాయం చేయాలని డిమాండ్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మార్చి 23**:కాఫీ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జిసిసి కార్యాలయం ముందు కాఫీ రైతులు ఆందోళన చేపట్టారు. గూడెం కొత్తవీధి మండలానికి చెందిన కాఫీ రైతులు పెట్రోల్ బంక్ నుంచి జిసిసి కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా గాలికొండ ఎం.పి.టి.సి అంపురంగి బుజ్జిబాబు మాట్లాడుతూ, కాఫీ రైతులు పండించిన కాఫీకి కిలోకు రూ.270 చెల్లించాలని ఎపెక్స్ కమిటీ నిర్ణయించిందని తెలిపారు. అయితే జిసిసి అధికారులు రైతుల వద్ద కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల దళారుల వద్ద అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. దీనివల్ల రైతులు కిలోకు రూ.40 నుంచి రూ.50 వరకు నష్టపోయారని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్, పీవో, గిరిజన సహకార సంస్థ చైర్మన్ శ్రావణ్ కుమార్ వెంటనే స్పందించి, ఎపెక్స్ కమిటీ నిర్ణయించిన ధరకే కాఫీ కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఇచ్చిన రుణాలను రద్దు చేయాలని ఆయన కోరారు.ఈ ఆందోళనలో వండలం బాలయ్య, చంటిబాబు, కాకూరు వెంకటరమణ, బలరామ్మూర్తి, కొర్ర భూపతి, గడుతూరి సత్యనారాయణ, విజయప్రసాద్, జనసేన మండల ఉపాధ్యక్షుడు బత్తుల మార్క్ తదితరులతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాఫీ రైతులు పాల్గొన్నారు.



